రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

# క్రొత్త సంవత్సరానికి గుణపాఠాలు

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

భారత రాజకీయాల్లో, పాలనా విధానాల్లో 2014లో గుర్తించదగిన మార్పులు వస్తాయా? ఈ అంశాలపై దేశ ప్రజల ఆశలు పెరిగాయి. ఇప్పుడు మధ్య తరగతి వారు మాత్రమే గట్టి అభిప్రాయాన్ని కలిగిఉంటారు అనడానికి లేదు. వారితోబాటు ఆశలపల్లకీలో పయనించే ఒక పెద్ద వర్గం భారత దేశంలో ఉన్నది, వారి కోరికలు మరో కోవకు చెందినవి. భారత రాజకీయాలపై, ప్రజా జీవనంలో ఉన్నవారిపై, పాలనా విధానాలపై వారి తీర్పు తీవ్రంగా ఉంటుంది. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా లేకపోతే వారు ప్రభుత్వాలను కూలదోయగలరు, మరొకరిని నిలబెట్టనూ గలరు.

ఈ విషయాన్ని ఇటీవల జరిగిన నాలుగు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఎత్తి చూపాయి. మధ్య ప్రదేశ్ కు ముఖ్య మంత్రిగా వ్యవహరిస్తున్న శ్రీ శివరాజ్ సింగు చౌహాన్ గారు వరుసగా మూడవసారి బీజేపి విజయం సాధించారంటే దానికి ఆయన సాధించిన ప్రగతి, ఆయనపై ఉన్న వ్యక్తిగత నమ్మకం కారణాలు. ఎప్పుడూ కూడా, ఆయనకు ఉన్న ప్రజాదరణ బీజేపి కంటే ఎక్కువగా ఉండడం విశేషం. డాక్టర్ రమణ్ సింగు గారి వ్యక్తిగత పరపతి, ఆయన ఏర్పాటుచేసిన ప్రజా పంపిణీ వ్యవస్థ (పి.డి.ఎస్.) విజయవంతం కావడం బీజేపి ని గెలిపించాయి. ఈ ఇద్దరు ముఖ్య మంత్రులూ ప్రజావసరాలకు పాటుపడ్డారు. రాజస్తానులో మంత్రులు, ఎం.ఎల్.ఎ. ల అవకతవకల వలన కాంగ్రెస్ ప్రభుత్వం యెక్క పరపతికి భంగం కలిగింది. ఈ రాష్ట్రాలలో ఓటర్లు ఇచ్చిన స్పష్టమైన సమాచారం ఏమిటంటే – సామాజిక, రాజకీయ అంశాల ప్రాముఖ్యత ఉనప్పటికీ, విశ్వసనీయతకు పెద్దపీట.

ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రభుత్వం దాని పరపతిని కోల్పోయింది. గత మూడేండ్లుగా అవినీతి వ్యతిరేక పోరాటం ఢిల్లీలో కేంద్రీకృతం అయ్యింది. ఈ అంశంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలం అయ్యింది. అందువలన, కాంగ్రెస్ దీనిలో స్పష్టమైన నష్టాన్ని ఎదుర్కొన్నది. సాధారణంగా బీజేపి ఎక్కువ ఆధిక్యంతో గెలిచి ఉండాల్సింది. కానీ, ఓటర్లలో ఒక వర్గం క్రొత్త ప్రత్యామ్నాయం అనే ప్రయోగానికి ప్రభావితం అయ్యింది. ఇప్పుడు వాడుకలో ఉన్న రాజకీయ ప్రమానాలకు వ్యతిరేకముగా ఇది ఒక మౌనపోరాటం, దాని వలన ఆం ఆద్మీ పార్టీకి గుర్తింపదగిన ఎక్కువ ఓట్లు దక్కాయి. ఓట్లు, సీట్ల పరంగా బీజేపి పెద్ద పార్టీగా వెలుగులోకి వచ్చినప్పటికీ,

ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై బీజేపి అంతర్మదనం చేసుకోవలసి ఉన్నది. దాని రాష్ట్ర నాయకులు, వ్యక్తిగతంగా అభ్యర్థులు ప్రజల ఆశాభావానికి దగ్గర కాలేకపోయారు. డాక్టర్ హర్ష వర్ధన్ గారిని ఢిల్లీలో తిరుగులేని నాయకుడుగా ప్రకటించడం సరైన నిర్ణయం. ఎన్నికల ఖర్చులకుగాను బీజేపి చిన్న దానాల ద్వారా సేకరించేందుకు దేశ వ్యాప్తంగా పది కోట్ల ఇండ్లను ఆశ్రయించాలని నిర్ణయించింది. కానీ ఢిల్లీ లోని ఈ పార్టీ దాని పరపతిని పెంచుకొనేందుకుగాను ఇంకా చాలా కృషి చేయాల్సి ఉన్నది.

క్రొత్త సంవత్సరానికి 'నమ్మకం అవసరం' అనేది రాజకీయ సందేశం అయితే, కాంగ్రెస్ దాని తప్పులనుండి ఇంకా గుణపాఠం నేర్చుకోలేదు. నాలుగు రాష్ట్రాల్లో ఓడిపోయినప్పటికీ, వారు క్రొత్త సంవత్సరాన్ని రెండు కుంభకోణాలను కప్పిపెట్టే ప్రయత్నాలతో ప్రారంభించారు. మహారాష్ట్ర ప్రభుత్వం ఆదర్శ కుంభకోణంపై విచారణ జరిపిన కమిషన్ నివేదికను, అది చాలామంది పెద్ద కాంగ్రెస్ నాయకుల పాత్రను బహిర్గతం చేసిన నేపథ్యంలో, తిరస్కరించింది. అది ప్రజాభిప్రాయానికి, అది ప్రజలు కోరే శ్రేష్టమైన, నమ్మదగిన పాలనా విధానాలకు పూర్తిగా వ్యతిరేకం. హిమాచల్ ప్రదేశ్ కు ముఖ్య మంత్రి అయిన శ్రీ వీరభద్ర సింగుపై అవినీతి, లంచగొండితనం, తమ సేవలకు బదులుగా లబ్ది పొందడం, పదవీ నిర్వహణలో వ్యక్తిగత లబ్ది కోరడం లాంటి ఆరోపణలు సాక్ష్యాధారాలతో సహా అడుబాతులో ఉన్నప్పటికీ, కాంగ్రెస్ పార్టీ నిస్సిగ్గుగా అటువంటి భ్రష్టుపట్టిన ముఖ్య మంత్రికి మద్దతుగా ఊరేగింపులు నిర్వహించేందుకు పూనుకోన్నది. ఇటువంటి అనైతిక చర్యలు వ్యతిరేక ప్రజాభిప్రాయాన్ని ప్రేరేపిస్తాయి.

విశ్వసనీయ రాజకీయాలను కోరుతున్నట్టు ప్రజలు స్పష్టం చేసారు. ఈ ప్రజాభిప్రాయానికి వ్యతిరేకముగా వ్యవహరించాలనుకొంటే, అది వారి ఉనికికే ప్రమాదం.

✵ ✵ ✵ ✵ ✵